## తాగునీటి ఎద్దడిపై మహిళల ఆందోళన

### సిద్దెంకి బీసీ కాలనీలో నిరసన

జనగామ రూరల్, జూన్ 22 : 'ఇంటి పన్ను, నీటి పన్ను వసూళ్లకు మాత్రం ఇంటింటికీ వస్తరు.. కాలనీకి మంచినీరు రావడం లేదని చెబితే పట్టించుకోరు.. ఇదే పద్ధతి.. మా బాధలు ఎవరికి చెప్పాలె..' అని మహిళలు మండిపడ్డారు. గతంలో మండు వేసవిలోనూ మిషన్ భగీరథ' ద్వారా ఇంటింటికీ మంచినీరు వచ్చేది. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే మళ్లీ ప్రజలకు తాగునీటి కష్టాలు వచ్చాయి అని ఆవేదన చెందారు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని సిద్దెంకి బీసీ కాలనీలో గతంలో మిషన్ భగీరథ ద్వారా కాలనీకి నీరందించేవారు. ప్రస్తుతం బోర్లు ఎండిపోవడంతో తాగునీటి సమస్య నెలకొంది. అయితే నాలుగు రోజులకు ఒకసారి తాగునీరు వస్తునన్నదని మహిళలు వాపోయారు. మా సమస్యను పట్టించుకోనే వారు లేరా అని కారోబార్ బీదని బాల్ నర్సయ్యకు మొర పెట్టుకున్నారు. దీనిపై స్పందించిన కారోబార్ రెండు రోజుల్లో స్వయంగా నేనే ఇంటింటికీ వచ్చి సమస్యను పరిష్కించేలా కృషి హామీ ఇచ్చారు..

తాగునీరు రావడంలేదని కారోబార్‌ను ప్రశ్నిస్తున్న మహిళలు

## ప్రతిభాపాటవ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 22 : యోగా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన స్లోగన్ రైటింగ్, పోస్టర్ మేకింగ్‌లో మండలంలోని చాగల్లు హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపి బహుమతులు గెలుచుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను పాఠశాల అసోసియేట్ ఎన్‌సీసీ అధికారి రుద్రారపు శాంతి, మాజీ చీఫ్ ఆఫీసర్ ప్రకాశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా వరంగల్‌లోని వరంగల్ భద్రకాళి బండ్‌లో ఎన్‌సీసీ 10వ తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో యోగ ఆవశ్యకతపై స్లోగన్ రైటింగ్, పోస్టర్ మేకింగ్ పోటీలకు ఈ నెల 20న ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి సుమారు 70 పాఠశాలల విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో చాగల్లు పాఠశాలకు చెందిన వరుణ్‌సందేశ్, శ్రీగణేశ్ పోస్టర్ మేకింగ్‌లో ఫస్ట్, సెకండ్ ప్రైజ్‌లు గెలుచుకున్నారు. రైటింగ్‌లో వర్షిత, స్లోగన్ బహుమతులు సాధించారని ఆయన తెలిపారు. విజేతలకు ఉమ్మడి రాష్ట్రాల డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఎన్‌సీసీ ఏయిర్ కమాండర్ వీఎన్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందించారు. పాఠశాలకు గుర్తింపు తెచ్చిన విద్యార్థులను హెచ్ఎం జీ కొమురయ్య ఈ సందర్భంగా అభినందించారు.

బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

**PUBLIC NOTICE**

ఇందుమూలముగా యావత్తు ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ Piramal Capital Housing Finance Ltd., హనుమకొండ బ్రాంచ్ గారి వద్దకు శ్రీ Lingaboyina Ashok, S/o.Srinivas, R/o. Ippagudem, గారు నా క్లయింట్ వద్ద దిగువ షెడ్యూల్ ఆస్తి పై Mortgage లోన్ కొరకై దరఖాస్తు చేసుకొని ఉన్నారు అట్టి ఆస్తిని వారు Neerati Nagaraju S/o. Somaiah గారి వద్ద నుండి కొనుగోలుకై Agreement of Sale చేసుకోని ఉన్నారు. అట్టి స్థిరాస్తిని రెండ్ల పెద్ద యాదగిరి S/o. పెద్ద బుచ్చిరాములు మరియు రెండ్ల వేంకటేశం S/o. పెద్ద బుచ్చిరాములు గారలు ఒరిజినల్ రిజిస్ట్రర్ సేల్‌డీడ్ డాక్ నెం.850/2003 Dt. 30-12-2003 SRO Ghanpur ద్వారా ఈగ ఉప్పలమ్మ వద్ద నుండి పొంది ఉన్నారు తదుపరి అట్టి రెండ్ల పెద్ద యాదగిరి మరియు రెండ్ల వెంకటేశం గారలు మరణించిన తరువాత వారి కుటుంబ సభ్యులు ఐన 1)ముత్తమ్మ 2) నర్సయ్య 3) తిరుమలేష్ మరియు రెండ్ల వెంకటేశం యొక్క కుటుంబ సభ్యులు 1) యాదమ్మ 2) రాజు 3) రమేష్ గారాలు కలిసి అట్టి స్థిరాస్తిని రెండ్ల లక్ష్మి W/o. రెండ్ల రాజు గారికి రిజిస్ట్రర్ సేల్ డీడ్ పత్రం నెం. 600/2024 SRO Ghanpur, తేదీ. 01-02-2024 ద్వారా అమ్మినారు. తదుపరి రెండ్ల లక్ష్మి గారు నీరటి నాగరాజు S/o. Somaiah గారికి రిజిస్ట్రర్ సేల్‌డీడ్ డాక్. No. 2054/2624 Dt. 26-04-2024 ద్వారా అట్టి స్థిరాస్తిని విక్రయించి ఉన్నారు. కావున ఎవరికైనా దిగువ చూపిన స్థిరాస్తి పై ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు మార్గేజీలు ఉన్నచో (7) రోజులలో క్రింద చూపిన అడ్రస్‌కు లిఖిత పూర్వకముగా తెలుపగలరు. తదుపరి అభ్యంతరములు చెల్లనేరవు.

షెడ్యూల్: All that the Open Plot out of Sy.No.635, to an extent of 168.00 Sq. Yards (Or) 149.499 Sq. Meters, situated at Ghanpur Village and Mandal, Jangaon District and SRO Ghanpur Bounded as East: Plot of Boddu Yadagiri, West: Road leads to MRO Office, North: Plot of Rendla Venkatesham, South: House of Rendla Yadagiri.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES,
H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HANAMKONDA, Warangal. Cell: 9849365117

సాయం అందజేస్తున్న మిత్రులు

## బాధితుడికి మిత్రుల ఆర్థిక సాయం

చిల్పూరు, జూన్ 22 : మండలంలోని శ్రీపతిపల్లికి చెందిన పంగ సురేశ్ తల్లి వెంకటలక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న సురేశ్ బాల్య మిత్రులు మృతురాలి కుటుంబాన్ని శనివారం పరామర్శించారు. తాము అండగా ఉంటామని భరోసా అందించి రూ.8 వేలు ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో రమేశ్, నాగరాజు, శేఖర్, రాకేశ్, ఈ ప్రవీణ్, రాజు, శ్రీకాంత్, నాగరాజు పాల్గొన్నారు

# పూర్వ ప్రాథమిక విద్యను బోధించాలి

- ప్రీస్కూల్‌పై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ
- కలెక్టర్ షేక్ రిజ్వానా బాషా వెల్లడి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్య బోధించిన తర్వాతే ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ షేక్ రిజ్వానా బాషా కోరారు. శనివారం జిల్లా కేంద్రంలోని ఏకశిల బీఈడీ కాలేజీలో జనగామ ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లకు జాతీయ నూతన విద్యా విధానం-2020లో భాగంగా పూర్వ ప్రాథమిక విద్య పాఠ్యాంశంలోని కరికులంలో మార్పులు చేసిన ప్రియదర్శిని కరదీపికను డీఈవో రాముతో కలిసి ఆవిష్కరించారు. మూడు రోజుల పాటు నిర్వహించే శిబిరాలకు బ్యాచ్‌కు 35 మంది చొప్పున 19 బ్యాచ్‌ల్లో అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇస్తున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ పూర్తి చేసుకున్న ప్రతి అంగన్‌వాడీ టీచర్ పిల్లలకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్యను అందించాలని కోరారు. ప్రతి ఒక్కరికీ అంకెలు, ఆంగ్ల అక్షరాలు, గణిత సంఖ్య నేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికార జయంతి, ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీవో రమాదేవి, జిల్లా కోఆర్డినేటర్ రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, మాస్టర్ ట్రైనర్లు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

### ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

రఘునాథపల్లి: విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. మండలంలోని ఖిలాషాపూర్‌లోని కస్తూర్బాగాంధీ విద్యాలయాన్ని శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వసతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేద విద్యార్థినుల అభ్యున్నతికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రత్యేక వసతులు కల్పించి నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించడానికి కేజీబీవీలను ఏర్పాటు చేసిందని వివరించారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పదో తరగతి ఫలితాలతో 10/10 జీపీఏ సాధించాలని సూచించారు. అనంతరం అధికారులతో కలిసి కలెక్టర్ పాఠశాలలోని తరగతి గదులను, విద్యార్థినులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలను పరిశీలించారు. దోమలు రాకుండా మెయిన్ డోర్లు ఏర్పాటు చేయాలని పంచాయతీరాజ్ శాఖ డీఈని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా విద్యాశాఖ అధికారి రాము, పంచాయతీ రాజ్ శాఖ డీఈ సీహెచ్ శ్రీనివాస్, మండల నోడల్ అధికారి రఘునందన్ రెడ్డి, కేజీబీవీ ఇన్‌చార్జి ఎస్ సునీత, ఉపాధ్యాయులు ప్రభ, వినోద, దేవి, రామలక్ష్మి ఉన్నారు.

# వానరాలతో విద్యార్థుల బెంబేలు

### జాఫర్‌గూడెం పాఠశాలలో పాట్లు

రఘునాథపల్లి, జూన్ 22: వానరాల స్వైర విహారంతో విద్యార్థులు నానా ఇబ్బందులు పడాల్సిన దుస్థితి మండలంలోని జాఫర్‌గూడెం ప్రాథమిక పాఠశాలలో నెలకొంది. పాఠశాలకు క్రీడా మైదానం విశాలంగా ఉండగా సమీపంలోనే సంబంధిత అధికారులు పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. అందులో నాటిన మొక్కలు కొన్నేళ్లకు చెట్లుగా ఎదిగాయి. వానరాలకు ఆవాసంగా మారాయి. కోతులు ఇక్కడే ఉంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులను నానా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. టాయిలెట్‌కు వెళ్లాలంటే కర్రలు పట్టుకుని వెళ్లాల్సి వస్తోందని పలువురు విద్యార్థులు 'నమస్తే తెలంగాణ'కు తెలిపారు. కొన్నిసార్లు వానరాలు దాడి చేసిన ఘటనలు ఉన్నాయని వాపోయారు. కోతుల నుంచి విద్యార్థులకు రక్షణ కల్పించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని పాఠశాల హెచ్ఎం శాగ కైలాసం కోరారు.

కర్రలతో బయటకు వస్తున్న విద్యార్థులు

పాఠశాల ఆవరణలోని చెట్లపై కోతి

## గిరిజన ఆశ్రమ పాఠశాలను ఏర్పాటు చేయాలి

### బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 22 : నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి ఆధ్వర్యంలో జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు జాటోత్ హుస్సేన్‌నాయక్‌ను శనివారం కలిసి హనుమకొండలోని గిరిజనశాఖ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. మండలంలోని శివునిపల్లిలో గిరిజన విద్యార్థుల కోసం 2005లో నాటి ప్రభుత్వం స్పెషల్ హాస్టల్ కోసం రూ.25లక్షలు మంజూరు చేసిందన్నారు. నిధులు సరిపోకపోవడంతో కాంట్రాక్టర్ హాస్టల్ భవన నిర్మాణాన్ని అర్ధంతరంగా నిలిపివేశారన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధి తండాల్లోని గిరిజన విద్యార్థులు ఆశ్రమ పాఠశాల లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని లకావత్ చిరంజీవి తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేస్తే ఎంతో మేలు జరుగుతుందన్నారు. దీనిపై హుస్సేన్‌నాయక్ దృష్టికి తీసుకపోగా సానుకూలంగా స్పందించారని వివరించారు. త్వరలోనే పాఠశాల ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

హుస్సేన్‌నాయక్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

### స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, జూన్ 22 : డాక్టర్లు, సిబ్బంది ప్రతి రోజు సమయపాలన పాటించి రోగులకు మెరుగైన వైద్యం అందించాలని స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో, ప్రభుత్వ ఆస్పత్రి స్పెషల్ ఆఫీసర్ డీఎస్ వెంకన్న కోరారు. శనివారం స్థానిక ప్రభుత్వ దవాఖానను ఆయన సందర్శించారు. వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్లతోపాటు ఓపీ వివరాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటించాలన్నారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవడంతోపాటు దవాఖానకు వచ్చే రోగులకు మెరుగైన చికిత్స అందించి వారి ఆదరణ పొందాలని సూచించారు. వైద్య సేవల్లో నిర్లక్ష్యం వహిస్తే వారి వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్‌కుమార్, డాక్టర్లు రవికుమార్, సంధ్య, సుమన్, జనార్దన్, సంధ్యారాణి, ప్రదీప్‌కుమార్, సీహెచ్‌వో సాంబయ్య పాల్గొన్నారు.

హాజరు రిజిస్టర్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో డీఎస్ వెంకన్న

## హిందీ టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నర్మెట, జూన్ 22 : మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో హిందీ సబ్జెక్టు బోధించే తాత్కాలిక ప్రాతిపదికన టీచర్‌ను నియమించేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ టీ శరత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. బీఈడీలో హిందీ మెథడాలజీ కలిగి ఉండి లేదా హెచ్‌పీటీ అర్హత ఉన్న వారు ఈనెల 26వ తేదీలోగా పాఠశాలలో దరఖాస్తు చేయాలని సూచించారు. ఎంపికైన వారికి గౌరవ వేతనం నెలకు రూ.18,600 ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9676598411 సెల్ నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

## బోరు మోటర్ల వైరు చోరీ

కట్ చేసిన బోరు మోటర్ వైరు

రఘునాథపల్లి, జూన్ 22: వ్యవసాయ మోటర్ల వైర్‌ను గుర్తుతెలియని దుండగులు చోరీ చేసిన ఘటన మండల కేంద్రంలో శనివారం జరిగింది. బాధిత రైతు కందుల అనిల్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో రైలు పట్టాల పక్కనున్న గొల్లోని బావి సమీపంలో సుమారు 20 మంది రైతులకు చెందిన బోరు మోటర్ వైర్‌ను శుక్రవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు కట్ చేశారు. పోలీసుస్టేషన్‌కు కూతవేటు దూరంలో ఉన్న బావుల వద్ద నెల రోజుల్లో మూడు చోట్ల ఇలాగే వైర్లు చోరీకి గురయ్యాయని రైతులు ఆవేదన చెందారు. కొత్త వైర్ కొనుగోలు చేసి బిగించేందుకు ఒక్కో మోటార్‌కు సుమారు రూ.వెయ్యి అదనంగా ఖర్చవుతోందని వాపోయారు. పోలీసులు స్పందించి దుండగులను పట్టుకోవాలని రైతులు కోరారు.

## రూ.2లక్షల రుణమాఫీతో రైతుకు భరోసా

జనగామ, జూన్ 22 (నమస్తే తెలంగాణ) : రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసా పథకాలు అన్నదాతకు అండగా నిలుస్తాయని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి తెలిపారు. దీని అమలుకు శ్రీకారం చుట్టిన సీఎం రేవంత్‌రెడ్డికి శనివారం ఆయన ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తెలంగాణలో అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతులకు ఊరట నిస్తుందన్నారు. గత ఎన్నికలకు ముందు ఏకాకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన మాట నిలబెట్టడం కోసం క్యాబినెట్ తీర్మానం చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. 2018 నుంచి డిసెంబర్ 2023 వరకు రుణాలు తీసుకున్న సన్న, చిన్న కారు రైతులకు మేలు జరుగుతుందన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

బచ్చన్నపేట, జూన్ 22 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన మేడోజు చంద్రయ్య అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి దహన సంస్కారాలకు రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ పేదలకు సాయం చేయడమే తన జీవిత లక్ష్యమన్నారు. నాయకులు వెంకట్‌రెడ్డి, మహాత్మాచారీ, నర్సయ్య, రామస్వామి, సిద్ధిరాములు, కనకయ్య, కృష్ణారెడ్డి, మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఐదుగురు పోలీసులకు సేవా పతకాలు

సుబేదారి, జూన్ 22 : వరంగల్ పోలీసు కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న ఐదుగురు పోలీసులకు రాష్ట్ర ప్రభుత్వం శనివారం సేవా పతకాలు ప్రకటించింది. వీరిలో హెడ్ కానిస్టేబుల్ టీ యాదగిరికి ఉత్తమ సేవా పతకం, సీఐ కే శ్రీధర్‌రావు, హెడ్ కానిస్టేబుళ్లు ఎండీ సాధిక్, ఎం భిక్షపతి, కానిస్టేబుల్ జీ శ్రీనివాస్‌కు సేవా పతకాలు లభించాయి.

## గడ్డం సమ్మయ్యను సన్మానించిన ఎంపీ కావ్య

దేవరుప్పుల, జూన్ 22 : ప్రముఖ చిందుయక్షగాన కళాకారుడు, కేంద్ర ప్రభుత్వం నుంచి ఇటీవల పద్మశ్రీ పురస్కారం అందుకున్న గడ్డం సమ్మయ్యను వరంగల్ ఎంపీ కడియం కావ్య ఘనంగా సన్మానించారు. పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీగా గెలుపొందిన కడియం కావ్య తోపాటు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిని హనుమకొండలోని వారి నివాసం వద్ద గడ్డం సమ్మయ్య శనివారం కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మయ్య కుటుంబ సభ్యులతో కడియం శ్రీహరి, కావ్య మాట్లాడారు. ప్రముఖ చిందుయక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు అందించడం హర్షణీయమన్నారు. చిందుయక్షగానాన్ని ఖండాంతరాలకు వ్యాపింపజేయడం జనగామ జిల్లాకే గర్వకారణమని పేర్కొన్నారు. కళాకారులకు తాము అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు.

### కడియం కావ్యను కలిసిన తీగారం గ్రామస్తులు

జఫర్‌గఢ్: మండలంలోని తీగారానికి చెందిన మండల ప్రజాప్రతినిధులు, నాయకులు వరంగల్ ఎంపీ కడియం కావ్యను మర్యాద పూర్వకంగా కలిశారు. హనుమకొండలోని ఆమె నివాసంలో తీగారం మాజీ సర్పంచ్ జయపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు పుష్పగుచ్ఛాన్ని అందించారు. గ్రామాభివృద్ధికి సహకరించాలని వారు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్, రవీందర్, కుమారస్వామి, మైసయ్య పాల్గొన్నారు.

సమ్మయ్యను సన్మానిస్తున్న ఎంపీ కావ్య, చిత్రంలో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే శ్రీహరి

## చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల పనులు సత్వరమే పూర్తి చేయాలి

### గ్రేటర్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే

వరంగల్, జూన్ 22 : గ్రేటర్‌లోని చెత్త ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శనివారం వరంగల్‌లోని పోతన నగర్, బాల సముద్రంలోని ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ట్రాన్స్‌ఫర్ స్టేషన్ల సివిల్ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. త్వరగా పూర్తి చేసి వాటిని అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో సీఎంహెచ్‌వో రాజేశ్, ఈఈలు రాజయ్య, సంజయ్ కుమార్, డీఈ రవికుమార్, ఏఈ సంతోష్, ఎస్ఐ శ్యామ్‌రాజ్ పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**సెప్టిక్ ట్యాంక్ క్లీనర్**

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318953

**లీజు / కిరాయి**

★ HNK, అదాలత నుండి K.L.N. రోడ్‌కు వెళ్ళే మెయిన్ రోడ్, (S.V.కాలనీ) రోడ్ నెం.5, 1st, 2nd, 3rd అంతస్థుల భవనం 1650Sft కిరాయికి/ లీజు ఇవ్వబడును. (న్యూ బిల్డింగ్) సంప్ర || 9502879612.
KMM_11687

**HEALTH CARE**

★ఆత్మీయ రిహాబ్ సెంటర్ యందు వృద్ధులకు మరియు పక్షవాతం, సర్జరీ తరువాత రికవరీ కోసం క్యాన్సర్ పేషంట్స్ కొరకు అవసరమగు 24 గం॥ల సేవలు అందించబడును.
సంప్ర॥ 6281476205, 9440325526
KMM_11679

**WANTED**

jobs Apply Now!

★Corel Draw, Photo Shop Designer M/F Sal: 20K, Office Clerk Female Calculation & Receptionist Sal: 15K, 2 No's Marketing Executives (Male) Sal: 18K. Near RTC X-Road, Pillar No. 34 & 35. 9849003504.
NT-97639

**అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

## క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

జఫర్‌గఢ్, జూన్ 22 : క్రీడాపాఠశాలల్లో ప్రవేశానికి మండల స్థాయిలో విద్యార్థుల ఎంపిక ఈ నెల 24న నిర్వహిస్తున్నట్లు మండల నోడల్ అధికారి ఎండీ ఫర్వేజ్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 22న ఉదయం 9 గంటల వరకు మండలంలోని తిమ్మంపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు హాజరు కావాలని కోరారు. అభ్యర్థులు 4వ తరగతి చదువుతూ 1 సెప్టెంబర్ 2015 నుంచి 31 ఆగస్టు 2016 మధ్యలో జన్మించిన వారై ఉండాలన్నారు. 30 మీటర్ల పరుగు, స్టాండింగ్ లాంగ్ జంప్, 800 మీటర్ల పరుగు, షటిల్ రన్, వర్జికల్ జంప్, ఫ్లెక్సీడిబ్లీటీ టెస్ట్ తదితర ప్రమానికాల ఆధారంగా ఎంపిక చేస్తామన్నారు. అభ్యర్థులు జనన ధ్రువీకరణ పత్రం, పాఠశాల బోనోఫైడ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు, వాటర్ బాటిల్, మధ్యాహ్న భోజనం తీసుకుని రావాలని ఆయన తలెఇపారు. ఇతర వివరాలకు తిమ్మంపేట పాఠశాల పీఈటీ కొండా రవి సెల్ నంబర్ 9849683470లో సంప్రదించాలన్నారు.

సోమేశ్వరాలయంలో భక్తుల పూజలు

## కోలాహలంగా గిరి ప్రదక్షిణ

పాలకుర్తి, జూన్22: స్వయుంభు సోమేశ్వర లక్ష్మీ నరసింహస్వామి క్షీరగిరి క్షేత్రంలో పౌర్ణమి సందర్భంగా శనివారం భక్తులు గిరిప్రదక్షిణ నిర్వహించారు. ఉదయం 5.30 గంటలకు కొండ కింద స్వామి ముఖద్వారం నుంచి ఓంకారేశ్వరస్వామి ఆలయం నుంచి గుట్ట చుట్టూ ప్రదక్షిణ చేపట్టారు. ఓంః నమ:శివాయ అంటూ భక్తులు గిరిప్రదక్షిణ నిర్వహించారు. మెట్ల మార్గంగుండా కొండపైకి ప్రవేశించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందించారు.

# శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం

### జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్

పాలకుర్తి రూరల్, జూన్ 22: జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తామని జనగామ డీసీపీ రాజమహేంద్రనాయక్ అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను శనివారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి ఇక్కడికి వచిన ఆయన పోలీస్‌స్టేషన్‌లోని రికార్డులను, పరిసరాలను పరిశీలించారు. నేరాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం రాజీవ్ చౌరస్తాను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పని చేస్తానన్నారు. జిల్లాలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను అమలు చేస్తామన్నారు. ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో గుట్కా, మట్కా, గంజాయి, డ్రగ్స్ ఇసుక మాఫియాపై ఉక్కు పాదం మోపుతామన్నారు. దొంగతనాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతామని ఆయన స్పష్ట